సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
సోమవారం, జూలై 22, 2024
డిజిటల్













## ఘనంగా ఉజ్జయిని
# మహంకాళి బోనాలు

- తొలి బోనం సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి
- బంగారు బోనం సమర్పించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి దంపతులు
- వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భారీగా తరలివచ్చిన భక్తులు



తెలంగాణ ప్రభ, హైదరాబాద్ : సికింద్రాబాద్ ఉజ్జ.యిని మహంకాళి బోనాల పండుగ ఘనంగా జరిగింది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా  ఆదివారం తెల్లవారుజామునుంచే భక్తుల ఆమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించారు. తెల్లవారుజామున అమ్మ వారికి మహా హారతి, కుంకుమ, పుష్ప అర్చనలు నిర్వహించారు. సాకలు సమర్పించి విశేష నివేదన చేశారు. భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసర ప్రాంతాల్లో ఆధ్యాత్మిక శోభ నెలకొంది.  ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ జిల్లా ఇన్ చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సభ్యులతో వచ్చి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలతో తొలి బోనం సమర్పించారు. సీఎం రేవంత్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు.  మహంకాళికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పండితులు ముఖ్యమంత్రికి వేదమంత్రోచ్ఛరణల నడుమ ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. మంత్రి సీతక్క అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. బోనాల జాతర సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ ఎంపీ లక్ష్మణ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి బోనం ఎత్తుకుని అమ్మవారిని దర్శించుకున్నారు.  ఇదిలావుండగా, సోమవారం రెండో రోజు ఫలహారం బండ్ల ఊరేగింపు, అమ్మవారిని అంబారీపై ఊరేగించడం, రంగం , భవిష్యవాణి కార్యక్రమాలతో ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి జాతర ముగియనుంది. అలాగే ఆదివారం నాడు  గోల్కొండ కోట జగదాంబిక , బల్కంపేట ఎల్లమ్మ  అమ్మవార్ల ఆలయాలకు పెద్ద ఎత్తున  భక్తులు చేరుకుని బోనాలను సమర్పించారు.

# డ్రగ్స్ నివారణలో యువత భాగస్వాములు కావాలి

### జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్




**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా మెటుపల్లి లోని నరేంద్ర డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించగా, ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాల పై అవగాహన చేయడంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టాలపై యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు "మిషన్ పరివర్తన"లో దిశా నిర్దేశం చేశారు.మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి విద్యార్థులకు వీడియోల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. డ్రగ్స్ నివారణలో యువత యొక్క పాత్ర పై ఎస్పీ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన విద్యార్థిని, విద్యార్థులకు ఎస్పీ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ సమాజం నుంచి యువత మంచిని మాత్రమే నేర్చుకోవాలని చెడు వ్యసనాలు, అలవాట్లపై, ఆకర్షితులై జీవితాలు నాశనం చేసుకోకూడదని ఆయన సూచించారు. యువత పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని ఆయన అన్నారు. మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. మత్తు పదార్థాలకు మానసికగా బానిస కావడం ద్వారా అనుకోకుండా క్రైమ్ చేసే అవకాశం ఉంది అని ఆయన అన్నారు. అనుకోకుండా ఏదైనా క్రైం చేసినట్లయితే ఎలాంటి ఉద్యోగం కూడా రాదని నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాఫిక్ సబ్ స్టాన్స్ యాక్ట్ 1985 ప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు. చట్టాలు బలంగా



ఉన్నాయని తర్వాత బాధపడి లాభం లేదని ఆయన అన్నారు. డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడంతో పాటు సమాచార వ్యవస్థను మరింత భలోపేతం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించిన సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గాని, డయల్ –100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా విద్యా సంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు ఆయన తెలిపారు. పల్లెల్లో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి డ్రగ్స్ అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా సరిహద్దుల్లో కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఉమ మహేశ్వర రావు, సి. ఐ నిరంజన్ రెడ్డి, ఎస్.ఐ లు చిరంజీవి,అనిల్, కిరణ్ కుమార్, నవీన్, శ్యామ్ రాజ్ కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



### ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని 15వ వార్డులో హాజీపూర బస్తి దావఖాన లో "వినాయక లిటిల్ స్టార్ పిల్లల హాస్పిటల్ " డాక్టర్ ఆడెపు హర్షిత మరియు డాక్టర్ ఆడెపు అనురాగ్ డాక్టర్ల ద్వారా మరియు స్థానిక వార్డ్ కౌన్సిలర్ ఆడెపు కమల మధు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన. దాదాపు 300 మంది చిన్న పిల్లలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. మున్ముందు మరిన్ని ఉచిత క్యాంపులు నిర్వహిస్తామని డాక్టర్స్ హర్షిత. అనురాగ్ లు తెలిపారు. ఈ కార్యక్రమం లో 15వ వార్డ్ కౌన్సిలర్ ఆడెపు కమలమధు, 2వార్డ్ కౌన్సిలర్ రేష్మా రఫీ మజర్ పాషా, బస్తి దావఖాన డాక్టర్స్ శృతిలయ, స్టాఫ్ నర్సు దీప, మాదవి,ముక్రమ్ బేగ్ మూర్తజా అలీ బేగ్, ఆడెపు ఆనంద్, మరియు వార్డ్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### యూరో కిడ్స్ ది ప్రి స్కూల్ ప్రారంభం

#### ప్రారంభించిన ఎంపీ ఈటల

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి రంగారెడ్డి రెడ్డి నగర్ లో వినోద్ జాదవ్ నూతనంగా ఏర్పాటు చేసిన యూరో కిడ్స్ ది ప్రి స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి స్కూల్ ని ప్రారంభించిన మల్కాజ్గిరి బీజేపీ పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ద్వారానే ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందచ్చని అందరూ చదువుకొని అభివృద్ధిలో ఉండాలన్న ప్రతి ఒక్కరికి జ్ఞానం విద్య ద్వారానే వస్తుందన్నారు .ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్, నందనం దివాకర్, గిరివర్ధన్ రెడ్డి, జె.కె శేఖర్ యాదవ్, మాణిక్ రెడ్డి, గరిగే శేఖర్, డివిజన్ అధ్యక్షులు పరుశ వేణు, సతీష్, శ్రీనివాస్ గౌడ్, నార్లకంటి దుర్గయ్య, సాయిలు, నాగదీప్ గౌడ్, మహేష్, వర్మ, ఈశ్వర్, శ్రవణ్, శివ, శ్యామ్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల పోషణ బాధ్యత విస్మరిస్తే జైలుకే

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** వయోవృద్ధులైన కన్న తల్లి దండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే జైలుకు వెళ్లాల్సి వస్తుందని, చట్టపరమైన చర్యలు తప్పవని జగిత్యాల ఆర్డీవో కార్యాలయ పరిపాలనా అధికారి తఫజుల్ హుస్సేన్ హెచ్చరించారు. ఆర్డీవో మధుసూదన్ ఆదేశాల మేరకు వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం కింద దాఖలు అయిన కేసులను విచారణ జరిపి, సాక్షాధారాలను పరిశీలించారు. నిరాదరణకు,వేధింపులకు గురిచేస్తున్న కుమారులను, కొడళ్లను, మనుమలను,అల్లుళ్ళకు సీనియర్ సిటీజేన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ చట్టం పై అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా కొడిమ్యాల మండలం రామ కిష్టాపూర్ గ్రా మానికి చెందిన కల్లూరి మల్లవ్వను కుమారులు ఇం టిలో నుంచి గెంటివేత, నిరాదరణ కేసులో,గొల్లపల్లి మండలం మల్లన్న పేటకు చెందిన చుక్కల శాంతవ్వను మనుమల నిరాదరణ కేసులో,జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన దుంపల కళవ్వను నడిపి కూతురు, అల్లుడు తన పేరు మీద ఉన్న పొలంను సాగు చేసుకోకుండా, డబ్బుల కోసం వేధింపులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేసిన కేసులో జగిత్యాల పట్టణానికి చెందిన బొప్ప సత్యనారాయణను ఆయన చిన్న కూతురు నిరాదరణ, వేధింపుల కేసుల్లో వయో వృద్ధుల పోష ణ, సంరక్షణ చట్టం కింద తమకు న్యాయం చేయా లని ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవో కు ఫిర్యాదు చేసిన కేసుల్లో వి చారణలు జరిపారు.

వయో వృద్ధులై న తల్లిదండ్రులను పోషించాక, నిరాదరణకు, వేధింపులకు గురి చేస్తే, సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలుందని హెచ్చరించారు. సెక్షన్ 21 మరియు నియమావళి 21(2) ప్రకారం వృద్ధులు తమ ప్రాణ, ఆస్థి సంరక్షణ ఫిర్యాదులను పోలీసు అధికారులు తగు చర్యలు తీసుకుంటారని అన్నారు. ఈ విచారణలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా కమిటీ అధ్యక్షు డు హరి అశోక్ కుమార్, సెక్షన్ సీనియర్ సహాయకులు పద్మజ, ఫీల్డ్ అధికారి కొండయ్య, కౌన్సిలింగ్ కమిటీ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం, వెల్మల ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్, తదితరులున్నారు.





### టీజీఎస్పీడీసీఎల్ యాప్‌పై అవగాహన

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** విద్యుత్ శాఖ నూతనంగా మార్పులు చేసిన టీజీఎస్పీడీసీఎల్ యాప్ ద్వారా వినియోగదారులకు మరింత దగ్గరగా చేరువ య్యే దిశగా ఆన్లైన్ పేమెంట్స్, కంప్లైంట్స్, వినియోగదారుల బిల్ వివరాలు, కరెంటు పోతే నేరుగా ఈ యాప్ ద్వారా సులభంగా కంప్లైంట్స్ చేసుకుని విధా నం, విద్యుత్ సిబ్బందీ, అధికారుల ఫోన్ నెంబర్లు అం దుబాటులో ఉన్నాయి. మైసమ్మ నగర్, –బి బ్లాక్ కమి టీ హాల్లో విద్యుత్ వినియోగదారుల మొబైల్ ఫోన్లలో టీజీ ఎస్పీడీసీఎల్ యాప్ ఇన్స్టాల్ చేసి, యాప్ పూర్తి వి వరాలపై అవగాహన కల్పలించారు. యాప్ వినియో గం సులువుగా ఉందని వినియోగదారులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది ఆర్టిజ న్ గూడెల్లి మధు, వినియోగదారులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



### కుత్బుల్లాపూర్‌లో వేడుకల్లో ఎమ్మెల్యే

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** సుభాష్ నగర్ డివిజన్ సుభాష్ నగర్, భాగ్యలక్ష్మి కాలనీలో నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకల్లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ హాజరై సద్గురు సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనిషి ప్రవర్తన, నడవడిక మంచిగా ఉండాలంటే మంచి గురువు సాంగిత్యం ఉండాలన్నారు. మన మంచి కోరి సన్మార్గాన్ని చూపే ప్రతి వ్యక్తి గురువుతో సమానమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, వేడుకల నిర్వాహకులు పోలీస్ భాస్కర్ రెడ్డి, భాగ్యలక్ష్మి కాలనీ అధ్యక్షులు సాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్, జయరామ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కుంటి మల్లేష్, సీనియర్ నాయకులు బలరాం రెడ్డి, రఘు, గంగారం, దుర్గారావు, శ్రీనివాస రాజు, కోటేశ్వరరావు, అడప శేషు, శాంతం రాయ్, నరేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, నరేందర్ గౌడ్ స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

### హత్నూర మండల పరిధిలో..

**తెలంగాణ ప్రభ (నర్సాపూర్) :** నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని హత్నూర మండల తారకంపేట్, తుర్కల్ ఖానాపూర్, గ్రామ పరిధిలోని సాయిబాబా మందిరంలో ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పూజ్య గురుదేవుల వద్ద దీక్ష తీసుకున్న సాయి సేవకు బి సుధాకర్, నర్సాపూర్ మాజీ శాసనసభ్యులు మదన్ రెడ్డి, హత్నూ ర పీఏసీఎస్ అధ్యక్షులు దుర్గారెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, రామచంద్రరెడ్డి, శ్రీనివాసరెడ్డి, బుచ్చిరెడ్డి, మన్నె రమేష్, ఉత్సవ కమిటీ నిర్వాహకులు శ్రీనివాస్ గౌడ్, బాలరాజు, మల్లేశం, రామకృష్ణ గౌడ్, రఘు, విట్టలేశం వెంకటేశం గౌడ్ పాల్గొన్నారు.

### ప్రత్యేక పూజలు చేసిన కొలను

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** గురు పౌర్ణమి సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప లో సాయిబాబా ఆలయంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరిపై స్వామి ఆశీస్సులు ఉండాలని అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలను రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.


### కొడిమ్యాలలో పౌర్ణమి వేడుకలు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కొడిమ్యా ల మండల కేంద్రములోని సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి (వ్యాస పౌర్ణమి) సందర్భంగా పూజలు, హారతి, పల్లకి సేవ, సత్య నారాయణ వ్రతం నిర్వహించారు. అనంతరం కీర్తిశేషులు వీరభత్తిని రాయబోసు కుమారులు లక్ష్మీనారాయణ, ప్రసాద్, గోపాల్, కోడళ్ళు జమున, సహస్ర, అన్నపూర్ణ, మనమలు సాయికిరణ్, ప్రీతం, రోహిత్, సాహిత్ , సాయి కృష్ణ మనుమరాలు జ్యోతి కుటుంబ సభ్యులు 300 మందికి అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ బాధ్యులు గుండేటి రమేష్, ఎల్లం శ్రీనివాస్, ఏనుగు ఆదిరెడ్డి,నారకట్ల మహిపాల్, అగంతం మోహన్, భక్తులు పాల్గొన్నారు.

### పోతంగల్ మండల కేంద్రంలో..

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురు పౌర్ణమి వేడుకల్లో ముఖ్య అతిథులుగా కోటగిరి ఉమ్మడి మండలాల ఎంపీడీవో కేఆర్ మనోహర్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కేఆర్ మనోహర్ రెడ్డి దంపతులు రమేష్ సేట్, శంకర్, గంగా మహీందర్, ప్రమోద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.











## ఘనంగా ఖర్గే బర్త్ డే వేడుకలు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** అఖిలభారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) అధ్యక్షుడు మల్లికార్జున కార్గే పుట్టినరోజు వేడుకలు కోరుట్ల పట్టణంలోని భీముని దుబ్బ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ కేక్ కత్తిరించి కార్యక్రమాలను ప్రారంభించారు. కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ రావు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గంగాధర్ పేర్కొన్నారు.



## ఇసుక ట్రాక్టర్ సీజ్

**తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి) :** మండలంలోని దేశాయిపల్లి గ్రామ శివారులో గల వాగు నుండి నేరెళ్ల గ్రామానికి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని సమాచారం రావడంతో తంగళ్ళపల్లి ఎస్సై డి.సుధాకర్ సిబ్బంది మల్లేశం, కిరణ్, సంపత్ తో కలిసి వెళ్లి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్ మీద కేసు నమోదు చేసి సీజ్ చేసినట్లు ఎస్సై డి.సుధాకర్ తెలిపారు. ప్రభుత్వం నుండి అనుమతి లేకుండా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్ అయిన నేరేల్ల గ్రామానికి చెందిన దాసరి రాజుపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందని, అక్రమ ఇసుక రవాణా సమాచారం సేకరించిన కానిస్టేబుల్ లను ఎస్సై అభినందించారు.

## రైతుబీమాకు దరఖాస్తుల ఆహ్వానం



**తెలంగాణ ప్రభ, (నర్సాపూర్) :** రైతులందరూ రైతు భీమా దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ శాఖ విస్తీర్ణ అధికారులు ప్రేమ్ రాజ్, ప్రతాప్ కుమార్, అన్నారు, ఆదివారం వారి విలేకరులతో నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని హత్నూర మండలం కాసాల, చింతల్ చెరువు , క్లస్టర్ రైతు వేదికల్లో వద్ద వారు మాట్లాడుతూ రైతు బీమా కోసం 28 జూన్ 2024 నాటికి పట్టా పాస్ బుక్ లు అందుకున్న రైతులందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.



## డాక్టర్ రమేష్‌కు ఘన సన్మానం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని యశశ్రీ హైస్కూల్ లో గాంధారికర్ రమేష్ డాక్టరేట్ పట్టా పొంది మొట్ట మొదటి సారిగా ఆయన స్వగ్రామమైన కోటగిరికి రావడంతో చిన్ననాటి బాల్య మిత్రులందరూ కలసి పూలమాల వేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం సందర్భంగా కోటగిరి పూర్వ విద్యార్థులు, మిత్రు లు రమేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సన్మాన సభలో పాల్గొన్నవారు విట్టల్ గౌడ్ ఓమయ్య దుబాస్ రాములు సుధాకర్ తాటికొండ రాము విజయ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

### అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, మెట్ పల్లి మండలాల మరియు మెట్ పల్లి పట్టణానికి చెందిన రూ.9,14,000 విలువ గల 53 సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్. ఈ కార్యక్రమంలో వారితోపాటు మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ రణవేణి సుజాత సత్యనారాయణ, మండలాల అధ్యక్షులు నల్ల తిరుపతి రెడ్డి, ఎల్లాల దశరథ్ రెడ్డి, తోట శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, మాజీ జెడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కంఠం రమేష్, జాజాల జగన్, దేవా మల్లన్న, జెడి సుమన్, నోముల లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సామాన్యుడి ఆయుధం తెలంగాణ ప్రభ
www.telanganaprabha.com



# స్ఫూర్తిదాయక మహిళా పోరాటం

## కీర్తి సురేశ్

'దృఢ సంకల్పం ఉన్న ఓ మహిళ చేసే స్ఫూర్తిదాయక పోరాటమే 'రఘు తాత' సినిమా..' అని నటి కీర్తి సురేశ్ అంటున్నది. సుమన్ కుమార్ దర్శకత్వంలో ఆమె నటించిన 'రఘు తాత' చిత్రం ఆగస్ట్ 15న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ సినిమాపై రాజకీయ వివాదాలు తలెత్తుతున్న నేపథ్యంలో కీర్తి సురేశ్ క్లారిటీ ఇచ్చింది. ఇటీవలే చెన్నయ్‌లో జరిగిన ఈ సినిమా పాటల వేడుకలో ఆమె మాట్లాడుతూ- 'ఇది విభిన్నమైన కథ. ఓ మహిళ ఎదుర్కొనే సవాళ్లే ఈ సినిమా ఇతివృత్తం. ఇందులో మంచి సందేశం ఉంది. గొప్ప వినోదం ఉంది. అందరూ అనుకుంటున్నట్టు ఇందులో రాజకీయ అంశాలేం లేవు. ఇది పూర్తి కామెడీ సినిమా' అంటూ చెప్పుకొచ్చింది కీర్తిసురేశ్. ఇంకా చెబుతూ ఈ సినిమాలోని పాటలు నాకు చాలా ఇష్టం. తప్పకుండా అందరికీ నచ్చుతాయి.' అని తెలిపింది కీర్తి సురేశ్. ప్రముఖ నిర్మాణసంస్థ హోంబలే ఫిల్మ్స్ నిర్మిస్తున్న తొలి తమిళ సినిమా ఇదే కావడం విశేషం.